

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

1-9-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 214 పేజీలు: 8+4 వెల: 8.00


పుతిన్‌కు ఐసిసి అరెస్టు వారంటు

మారిన హర్యానా పోలింగ్ తేదీలు

5

# ముంచెత్తిన వాన



నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ వద్ద ప్రమాదకరంగా ప్రవహిస్తున్న పెద్ద వాగును దాటుతున్న ప్రజలు

## జలదిగ్బంధంలో జడ్చర్ల

పరవళ్లు తొక్కుతున్న దుందుభి వాగు

పలుచోట్ల అలుగులు పారిన చెక్ డ్యాములు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 31, ప్రభాతవార్త:** ఉమ్మడిమహబూబ్‌నగర్ జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం మధ్యాహ్నం వరకు ఎండతెరిపి లేని వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలోని నూతనంగా నిర్మించిన 100పడకల దవాఖానాలోకి వర్షపునీరు చేరడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు. మహబూబ్‌నగర్, జడ్చర్లలోని లోతట్టు ప్రాంతాలకు వర్షపు నీరు చేరడంతో ప్రజలు >>2



ఇబ్రహీంపట్నంలో ఉధృతంగా వరద నీరు

గ్రేటర్ పరిధిలో భారీ వర్షం

ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

లోతట్టు ప్రాంతాలు జలమయం

మునిగిన హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివార్లలో శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షం ట్రాఫిక్ వ్యవస్థను కుదేలు చేయగా సామాన్యుల ను కష్టాల పాలు చేసింది. బంగాళఖాతంలో ఏర్పడ తుఫాన్ ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండగా గ్రేటర్ పరిధిలో ఏకధాటిగా కురుస్తున్న వర్షం ధాటికి రోడ్ల న్నీ జలమయమై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వాహనదారులు ఎక్కడి కక్కడ ట్రాఫిక్ జాంలో ఇరుక్కుపోయి తీవ్ర ఇక్కట్లకు >>2



నారాయణపేట వాగులో పడిన కారు

## రెండు రోజులు రెడ్ అలర్ట్



భారీ వర్షాలు కురిసే అవకాశం

ఖమ్మం, మధిరలో పొంగుతున్న వాగులు

**అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఉత్తమ్ ఆదేశం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు31:** రెండు రోజులుగా రాష్ట్రంలో ఏకధాటిగా వర్షం కురుస్తోంది. పడు తున్న వానలకు కాలువలు పొంగి పొర్లుతున్నాయి. వర్షపు నీరు వెళ్లే మార్గం లేక పలు చోట్ల రోడ్లన్నీ చెరువులు తలపిస్తున్నాయి. వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు పడే సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దీంతో రాష్ట్రంలో రెడ్ అలర్ట్ ప్రకటించినట్లు వాతావరణ శాఖ డైరెక్టర్ నాగరత్న తెలిపారు. ఇప్పటి వరకు ఉన్న తీవ్ర అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారిందని, ఇందు కారణంగా రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. రానున్న రెండు రోజుల్లో దీని ప్రభావం తెలంగాణ పై పడి మోస్తర్ నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. కొన్నిచోట్ల భారీ వర్షాలు,మరికొన్ని ప్రాంతాల్లో అత్యంత భారీ వానలు పడతాయని వివరించారు. అనంతరం వాయిగుండం పోతుంది అప్పుడు వర్షాలు తగ్గుముఖం పట్టేఅ అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆదిలాబాద్,కొమురంభీం అసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, మహబూబాబాద్, జనగామ, హనుమకొండ, వరంగల్,సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఆదివారం అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. రాష్ట్రంలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేయడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. భారీ వర్ష సూచన ఉన్న కారణంగా ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచించారు.

రాష్ట్రంలో భారీ వర్ష సూచన ఉండటంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని నీటిపారుదల శాఖ అధికారులను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్‌ను వదిలి వెళ్లొద్దని, వాతావరణ శాఖ రెడ్‌అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు ఎవ్వరూ సెలవులు పెట్టొద్దని ఆదేశించారు. ఎప్పటి కప్పుడు రిజర్వాయర్లను చెరువులను మానిటరింగ్ చేయాలని సూచించారు. నీటి స్థాయిలను >>2

## బౌద్ధక్షేత్రాలకు మెరుగులు

రూ.25కోట్లతో బుద్ధవనంలో డిజిటల్ మ్యూజియం

హుస్సేన్‌సాగర్ చుట్టూ వలయాకారంలో స్కై వాక్ వే

హైదరాబాద్-నాగార్జునసాగర్ ఫోర్ లేన్ రోడ్

**పర్యాటకుల కోసం కొత్త ప్రాజెక్టులు ప్రకటించిన సిఎం రేవంత్**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు31:** పర్యాటకులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలోఉన్న బౌద్ధ పర్యాటక స్థలాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని ఆయన నిర్ణయించారు. దేశ విదేశాల్లోని బుదిస్టులను ఆకట్టుకునేలా బుద్ధవనంలో ఇంటర్నేషనల్ బుద్ధ మ్యూజియం నెలకొల్పే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కొత్త టూరిజం పాలసీలో భాగంగా తెలంగాణలో చారిత్రకంగా పేరొందిన ఫణిగిరి, నేలకొండపల్లి, నాగార్జున సాగర్ బౌద్ధ క్షేత్రాలతో పాటు హుస్సేన్ సాగర్‌లో ఉన్న బుద్ధ విగ్రహాన్ని ఒకే టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని సంకల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వదేశీ దర్శన్2.0 స్కీమ్‌లో భాగంగా బుద్ధవనం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్రానికి డీపీఆర్‌ను పంపించింది. రూ. 25కోట్ల అంచనాలతో బుద్ధవనంలో బుద్దిస్ట్ డిజిటల్ మ్యూజియం అండ్ ఎగ్జిబిషన్, డిజిటల్ ఆర్కైవ్స్ ఏర్పాటు చేయాలని అందులో ప్రతిపాదించింది. వీటితో పాటు తాజాగా ఇంటర్నేషనల్ బుద్ధ మ్యూజియంను ఈ ప్రణాళికలో పొందురచనుంది. ఇందులో భాగంగా నాగార్జునసాగర్ బుద్ధవనాన్ని టూరిజం,స్పిర్చువల్ డెస్టినేషన్ సెంటర్‌గా తీర్చిదిద్దుతారు. నాగార్జునసాగర్ డ్యామ్ అందాలతో పాటు పరిసరాల్లోని బుద్ధవనాన్ని అంతర్జాతీయ బౌద్ధక్షేత్రంగా అభివృద్ధి చేయాలని సంకల్పించారు. నాగార్జునసాగర్ సంర్శనకు వెళ్లే పర్యాటకులు బ్యాక్ వాటర్ వరకు బోట్‌లో విహరించే ఏర్పాట్లు పునరుద్ధరించాలని నిర్ణయించారు. దేశవిదేశాల నుంచి వచ్చే పర్యాటకులకు ఆకర్షించేందుకు అనువైన టూరిజం ప్యాకేజీలు రూపొందిస్తారు.

హైదరాబాద్ నుంచి నాగార్జునసాగర్ వరకు ఫోర్ లేన్ రోడ్ నిర్మిస్తారు. ఈ రహదారికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను సిఎం ఆదేశించారు.

హైదరాబాద్ హుస్సేన్‌సాగర్ బుద్ధ విగ్రహం చుట్టూ టూరిజం డెస్టినేషన్ సర్కిల్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ట్యాంక్‌బండ్, తెలంగాణ అమరుల జ్యోతి, నెక్లెస్ రోడ్, సంజీవ్య పార్కు వరకు వలయాకారంలో స్కై వాక్ వే డిజైన్ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆ ప్రాంతాన్ని భవిష్యత్‌లో వరల్డ్ క్లాస్ టూరిజం హబ్‌గా రూపొందించాలని ఆదేశించారు. అనుభవం ఉన్న కన్సల్టెన్సీలు, నిపుణులతో అంతర్జాతీయ స్థాయి నమూన డిజైన్లను తయారు చేయాలన్నారు. పర్యాటకులు ఆహ్లాదంగా గడిపేలా ఫుడ్ కోర్టులు, వివిధ స్టాళ్లను ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని సిటీలో సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.

**గోల్కొండ చుట్టూ అక్రమ నిర్మాణాలు తొలగింపు**

గోల్కొండ చుట్టూ ఉన్న రోడ్లన్నీ ఇరుకుగా అయ్యాయని, వాటిని విశాలంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. అక్రమణలుంటే తొలిగించాలని, అక్కడున్న ఇండ్ల వాసులు, దుకాణదారులు నిరాశ్రయులు కాకుండా తగన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వారికి మరో చోట పునరావాసం కల్పించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## కాళేశ్వరం కమిషన్ గడువు పొడిగింపు

రెండు నెలలు పెంచుతూ ఉత్తర్వులు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు31:** కాళేశ్వరం కమిషన్ విచారణ గడువును తెలంగాణ ప్రభుత్వం మరోసారి పొడిగించింది. రెండు నెలల పాటు కమిషన్ విచారణ గడువునుపొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అక్టోబర్ 31వ తేదీ వరకు కమిషన్ విచారణ గడువును పొడిగిస్తూ నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా శనివారం జీవో జారీ చేశారు. కాళేశ్వరం >>2

## వైద్య, ఆరోగ్యశాఖకు సెలవులు లేవు


**వర్షాలు తగ్గే వరకు అప్రమత్తం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు31:** రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. వర్షాలు తగ్గే వరకు వైద్యఆర్యోగ శాఖ డాక్టర్లు,ఇతర స్టాఫ్‌కు సెవులు ఇవ్వొద్దని డిఎంఈ,టీవీవీపీ కమిషనర్,డిహెచ్‌లను ఆదేశించారు. శనివారం ఆయన ఆరోగ్య శ్రీ కార్యాలయంలో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డాక్టర్లు,స్టాఫ్ అందరూ హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని,ప్రతి ఒక్కరూ డ్యూటీలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. >>2

## ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసులు

హైడ్రా ఫిర్యాదుతో నమోదు చేసిన సైబరాబాద్ సిపి

**చెరువుల్లో అక్రమ నిర్మాణాలను అనుమతించినందుకు చర్యలు**



**హైదరాబాద్, ఆగస్టు 31,ప్రభాతవార్త:** అక్రమ నిర్మాణాల కూల్చి వేతలేలక్ష్యంగా హైడ్రాదూసుకుపోతున్న హైడ్రా తాజాగా చెరువుల్లో నిర్మాణదారులకు అనుమతులు ఇచ్చిన అధికారులపై దృష్టిసారించింది. ఇటీవల చెరువుల్లో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులు ఎవరనేది ఇటీవల ఆరా తీసిన హైడ్రా తొలిదశలో మొత్తం ఆరుగురు అధికారులపై కేసులు పెట్టింది. హైడ్రా అధికారుల ఫిర్యాదుతో ఈవోడబ్ల్యూ వింగ్‌లో సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి కేసులు నమోదు చేశారు. హెచ్‌ఎండీఏ సిటీప్లానర్ రాజ్‌కుమార్, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ సుధీర్, చందానగర్ జీహెచ్ ఎంసి డిప్యూటీ కమిషనర్ సనర్ సుదామ్స్, బాచుపల్లి తహసీల్దార్ పూల్‌సింగ్, నిజాంపేట్ మున్సిపల్ కమి షనర్ రామకృష్ణ మేడ్చల్ -మల్కాజ్‌గిరి ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసు లుపైనా ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. కాగా ఇప్పటి వరకు నిజాం పేట్ మున్సిపల్ కమిషనర్‌పై ఉన్నతాధికారులు బదిలీవేటు వేసిన విషయం తెలిసిందే..

**అధికారులపై కేసులు ఎందుకుంటే ...**

చందానగర్ సర్కిల్ పరిధిలో ఈర్లచెరువులో మూడు భవ నాలకు అనుమతి ఇవ్వడమే కాకుండా నిర్మాణం పూర్తి కాక ముందే వాటికి ఓసి జారీ చేశారు. వాటిని హైడ్రా కూల్చివేసింది. అక్రమణదారులపై >>2

**అప్పా చెరువులో కొనసాగిన హైడ్రా కూల్చివేతలు** 7

## పాఠశాలల సెలవు నిర్ణయం కలెక్టర్లదే

కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయండి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించి నందున ఏ విధంగా ప్రాణ, ఆస్తి నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల >>2



శనివారం రామగుండంలో జరిగిన కార్యక్రమంలో డి. సిఎం భట్టి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం

## రామగుండంలో 800 మె.వా విద్యుత్ ప్లాంట్

**ప్రతి నియోజక వర్గంలో అంబేద్కర్ నాలెడ్జి సెంటర్ ఏర్పాటు**

సింగరేణి కార్మికులకు కోటి, కాంట్రాక్టు కార్మికులకు రూ.30లక్షలు బీమా: డిప్యూటీ సిఎం భట్టి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో / గోదావరిఖని, ప్రభాతవార్త.:** రామగుండంలో 800 మెగవాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మిస్తామని, ఇక్కడి ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన అంశంగా భావించి ప్రజా ప్రభుత్వం సానుకూలంగా ఉందని, ఈ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని తెలంగాణ జెన్‌కో, సింగరేణి సంయుక్తంగా చేపడుతామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం డిప్యూటీ సిఎం రామగుండం నగరంలో ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రవాణా వాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌తో కలిసి విస్తృతంగా పర్యటించారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి, మంత్రుల బృందానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ మర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. ముందుగా రామగుండంలోని 800 మెగవాట్ల టిజి విద్యుత్ ప్లాంట్ స్థలంను సందర్శించారు. అనంతరం సెక్టార్ 2 వద్ద 3 కోట్లతో నిర్మించిన నైపుణ్య కేంద్రాన్ని డిప్యూటీ సిఎం ప్రారంభించారు. అదేవిధంగా కార్పొరేషన్ పరిధిలో అమృత్ 2.0టియుఎఫ్ఐడిసి కింద చేపట్టే పలు అభివృద్ధి పనులకు సింగరేణి ఆధ్వర్యంలో 5 కోట్ల నిధులతో 23 కిలోమీటర్ల అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం కార్పొరేషన్ ప్రాంగణంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమం డిప్యూటీ సిఎం మల్లు భట్టి >>2

# 9 మంది ఐఏఎస్‌లకు బదలీ, అదనపు బాధ్యతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 31:** రాష్ట్రంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. 9 మంది ఐఏఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. అలాగే వారికి అదనపు బాధ్యతలను అప్పగించింది. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. గనుల శాఖ కార్యదర్శిగా ఉన్న కె.సురేంద్రమోహన్‌కు గనుల శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ సెక్రటరీ టి.వినయ్ కృష్ణారెడ్డికి భూసేకరణ,పునరావాస కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జ రిలీవ్ అయ్యారు. మైనారిటీ గురుకుల సొసైటీ కార్యదర్శిగా ఉన్న అయేషా మస్రత్ ఖానంను బదిలీ చేయడంతో పాటు జిఏడిలో రిపోర్ట్ చేయాలని సూచించారు. ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ డిఐజిగా ఉన్న తఫ్సీర్ ఇక్బాల్‌కు మైనారిటీ గురుకుల సొసైటీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పిగించారు. ఉద్యావన శాఖ డైరెక్టర్‌గా ఉన్న షేక్ యాస్మిన్ భాషకు మైనారిటీ సంక్షేమ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. వుమెన్ చైల్డ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్‌గా ఉన్న నిర్మల కాంతి వెస్లీకి మైనారిటీ ఆర్థిక సంస్థ ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా ఉన్న జి.మల్సూర్‌కు ఖనిజాభివృద్ధి సంస్థ ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. హెచ్ఎండిఏ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా ఉన్న మహ్మద్ అసదుల్లా వక్ఫ్‌బోర్డు సీఈవోగా నియమితులయ్యారు. ములుగు అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)గా ఉన్న పి.శ్రీజ ఖమ్మంకు అదనపు కలెక్టర్‌గా బదలీ అయ్యారు.

# నేడు పెన్షన్ విద్రోహదినంగా నిరసన కార్యక్రమాలు

### సిపిఎస్‌ను రద్దుచేసి ఒపిఎస్‌ను అమలుచేయాలి

### గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ఉద్యోగ జెఎసి నిరసన

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్(ఓపీఎస్)ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు నేడు(సెప్టెంబర్ 1)న రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ విద్రోహ దినంగా పాటించనున్నాయి. పెన్షన్ విద్రోహ దినంగా 33 జిల్లాల్లోని ప్రధాన కార్యాలయాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని తెలంగాణ ఉద్యోగ, జేఏసీ పిలుపునిచ్చింది. అందులో భాగంగానే నేడు హైదరాబాద్‌లోని గన్‌పార్క్ దగ్గర గల అమరవీరుల స్థూపం దగ్గర ఉదయం 11 గంటలకి ఉద్యోగ జేఏసీ అధ్వర్యంలో 205 భాగస్వామ్య సంఘాల పక్షాన నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఛైర్మనన మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు శనివారం తెలిపారు.

టీజేఏసీ సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా ప్రకటించిందని.. ఈ నేపథ్యంలో సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని ప్రధాన డిమాండ్లతో 2004వ సంవత్సరం నుంచి ఎన్నో రకాల ఆందోళనలు, ఐక్య ఉద్యమాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దేశ వ్యాప్తంగా ఉద్యోగ కమ్యూనిటీలు చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉద్యోగుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా యూనిఫైడ్ పెన్షన్(యుపిఎస్) విధానాన్ని తీసుకురావడం యావత్తు ఉద్యోగ కమ్యూనిటీని విస్మయానికి గురి చేస్తూ తీవ్ర అసంతృప్తికి గురి చేసిందన్నారు. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త ఉద్యమాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో యావత్తు ఉద్యోగులు ఉద్యమానికి సిద్ధం కావల్సిందిగా పిలుపునిస్తూ సెప్టెంబర్ 1న అన్ని జిల్లాల ప్రధాన కార్యాలయాల వద్ద జేఏసీ అధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించినట్టు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాస రావు తెలిపారు.

# ఉగ్ర కృష్ణమ్మ.. కృష్ణా బేసిన్‌లో పోటెత్తిన వరద

### నిండు కుండల్లా ప్రాజెక్టులు

### జూరాల 45 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

### 2,95,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు

### శ్రీశైలం నుంచి 10గేట్ల ద్వారా దిగువకు



శ్రీశైలం డ్యాం నుంచి సాగర్‌కు విడుదలవుతున్న వరద

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 31, ప్రభాతవార్త:** ఎగువన కర్ణాటక ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టులకు వరద ఉధృతి పెరిగింది. కర్ణాటకలోని ఎగున నుంచి జూరాల డ్యాంకు భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. శనివారం జూరాలకు రాత్రి 9గంటల వరకు అందిన సమాచారం మేరకు 3,36,000 క్యూసెక్కుల వరద చేరగా 45గేట్లు ఎత్తి స్పిల్‌వే ద్వారా 3,34,688 క్యూసెక్కులు దిగువకు వదిలారు. పవర్ హౌజ్‌కు 19వేల683క్యూసెక్కులు వదిలారు. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 8.145టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లోని విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. జూరాల ఎడమ కాలువకు 550క్యూసెక్కులు, కుడి కాలువకు 620, ఆర్డీఎస్ లింక్ కెనాల్‌కు 50, కోయిల్‌సాగర్‌కు 315క్యూసెక్కులు విడుదల చేశారు. జూరాల నుంచి మొత్తంగా 3,28,554 క్యూసెక్కులు అవట్‌ఫ్లో నమోదైంది.

నారాయణపూర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది. మధ్యాహ్నం ఒంటిగంటకు అందిన సమాచారం మేరకు ప్రాజెక్టుకు 1,85,000 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో నమోదు అయింది. దీంతో ప్రాజెక్టు 30గేట్లు ఎత్తి 1,78,500 క్యూసెక్కులు దిగువకు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నీటిమట్టం 492.25మీటర్లు, 33.313టీఎంసీలు కాగా ప్రస్తుతం 490.98మీటర్లు, 27.767టీఎంసీల నీట్టిమట్టం ఉన్నది.

**శ్రీశైలం నుంచి సాగర్‌కు..**

శ్రీశైలం జలాశయం నుంచి 10 గేట్ల ద్వారా సాగర్‌కు నీటి విడుదల కొనసాగు తున్నది. శనివారం సాయంత్రం 6గంటలకు డ్యాం అధికారులు అందించిన సమాచారం మేరకు జలాశయానికి జూరాల గేట్ల ద్వారా 3,06,540,పవర్‌హౌజ్ ద్వారా 19,029 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 912 క్యూసెక్కులు వరద వచ్చి చేరగా మొత్తంగా 3,26,481 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. దీంతో డ్యాం 2గేట్లను 10అడుగులకు మేర, 8గేట్లు 12అడుగులు మేర ఎత్తి సాగర్‌కు నీటి విడుదల చేశారు. ఏపీ పవర్ హౌజ్‌కు 30,27క్యూసెక్కులు, తెలంగాణ పవర్ హౌజ్‌కు 37,822 క్యూసెక్కులు విడుదల చేయగా స్పిల్‌వే ద్వారా 3లక్షల 12వేల390 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేశారు.

# ప్రభుత్వ పరిధిలో రిజర్వేషన్ల అంశం

### ఒకే కుటుంబంలోని వ్యక్తులు ఒకే వార్డులో ఉండాలి

### అధికారులకు ఇసి పార్ధసారధి సూచన

### రాజకీయ పార్టీ ప్రతినిధులతో కమిషనర్ సమావేశం



**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రిజర్వేషన్ల అంశం ప్రభుత్వ పరిధిలో ఉందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారధి తెలిపారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాకు సంబంధించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ ఒక కిలోమీటరు పరిధిలో ఉండేలా చూసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాను గ్రామ పంచాయతీలోని వార్డులుగా విభజించేటప్పుడు ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు ఒకే వార్డులో ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనుబంధం ఓటర్ల జాబితాలోని ఓటర్లను సంబంధిత వార్డుకి మాత్రమే అనుసంధానిం చానున్నట్లు కానీ, చివరి వార్డుకి కాదు అన్నారు. గ్రామ, మండల స్థాయిలోని ప్రజాప్రతినిధులు ఓట్లరు తగిన సూచనలు, సలహాలు చేసి వారి అభ్యంతాలు పరిష్కరించి వారికి ఓటు హక్కు వినియోగించుకోవాలిస్న అవగాహన కల్పించాలన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం భారత ఎన్నికల సంఘం ఫిబ్రవరి 8న ప్రచురించి అసెంబ్లీ ఎన్నికల జాబితా ఆధారంగా ఎలాంటి మార్పులు లేకుండా పంచాయతీ ఓటర్ల జాబితాను వార్డు వారీగా తయారు చేసి సెప్టెంబరు 6న ముసాయిదా జాబితాను ప్రకటిస్తామన్నారు. అదేవిధంగా సెప్టెంబరు 9 జిల్లా స్థాయిలో, 10న మండల స్థాయిలో రాజకీయ ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు, సెప్టెంబరు 7 నుంచి 13వ తేది వరకు ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ అభ్యంతరాలను సెప్టెంబరు 19న గ్రామపంచాయతీ తుది ఓటర్ల జాబితాను వార్డుల వారీగా ప్రకటిస్తారన్నారు. గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలోని అభ్యంతాలు అంటే ఒక ఓటరు ఒక వార్డు నుంచి ఇంకో వార్డులోకి, ఒక గ్రామపంచాయతీ నుంచి మరోక గ్రామపంచా యతీలో తప్పుడు నమోదు అయినా, నమోదులో తప్పుగా ఉన్నా వాటిని మాత్రమే అసెంబ్లీ ఓటర్ల జాబితా ప్రకారం జిల్లా పంచాయతీ అధికారి పరిష్కరిస్తారన్నారు. ఓటర్ల జాబితాలో కొత్త పేర్ల నమోదు, తొలగింపు, సవరణ జిల్లా పంచాయతీ అధికారి పరిధిలో లేదని స్పష్టం చేశారు.ఈ యేడాది ఏప్రిల్ 24, జూలై 10న ప్రచురితమైన అసెంబ్లీ ఓటర్ల అనుబంధ జాబితా 3 రాష్ట్ర ఎన్నికల అధికారిక వెబ్‌సైట్‌లో ఉందని, వాటిని పరిశీలించి ఎవరైనా అర్హత కలిగిన ఓటర్లు నమోదు కాకపోతే వారిని నమోదు చేసేందుకు ఫారం.6లో దరఖాస్తు, మార్పులు, తొలగింపు ఫారం.8, ఫారం.7లో దరఖాస్తు చేసుకోవాలని ఓటర్లకు తెలియజేయాలని రాజకీయ పార్టీ ప్రతినిధులకు ఎన్నికల కమిషనర్ కోరారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కులగణనపై డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కులగణన చేయకుండా పంచాయతీ ఎన్నికలకు పూనుకోవడం సరికాదని బిఆర్ఎస్ అధికార ప్రతినిధి దూదిమెట్ల బాలరాజు యాదవ్ అఖిలపక్ష సమావేశంలో ప్రశ్నించారు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-I**
**3rd FLOOR , TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD**

O.A. No. 261 of 2024

Bank of Maharashtra ... Applicant

And

M/s. Narra Constructions Pvt Ltd and others .. Defendant(s)

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To

1. **M/s. Narra Constriction Pvt Ltd** S/o. Rep by its Directors, Narra Srinivas and Narra Anitha O/o D1-202, Kanthi Shikra Apartments, Panjagutta, Hyderabad - 500082 TG
4. **Smt. Peddi Vijaya Lakshmi W/o. Satya Prasad** R/o. 14, Gurrala Lanka, Pamidimukka Krishna Dist - 521250 AP
5. **Mr. M. Srihari,** H.No.1-62/1/204, Pooja Residency, Near Sri Chaitnya Mahila College, Bollaram Road, Miyapur, Hyderabad 500049 TG ...Defendants

Please take the summons in the above O.A.No.261 of 2024 filed by the applicant for Recovery of money of Rs.75406248.00 Ps against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha" Telugu Daily newspaper and posted the matter to 27-09-2024

In accordance with sub-section (4) of section 19 of the Act, you the defendants are directed as under;

i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

ii)To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;

iii)You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;

iv)You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

v)You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **27.09.2024 at 10.30 am** at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default, the Application will be heard and determined in your absence Day of AUGUST,2024.

(By order of the Court)

Asst. Registrar,
Debts Recovery Tribunal-I Hyderabad

మహిళ మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

సుపోషిత దారుఢ్య భారత్‌ను కలిసి నిర్మించుకోవడం

రాష్ట్రీయ పోషణ మాసోత్సవం

1 నుంచి 30 సెప్టెంబరు 2024




పోషణ్ అభియాన్ యొక్క 6 విజయవంతమైన సంవత్సరాలు

» జన ఆందోళన్ క్రింద 100కు పైగా పౌష్టికాహార సంబంధిత కార్యకలాపాల నిర్వహణ
» 8 కోట్ల పిల్లలకు పైగా నెలవారీ ఎదుగుదల కొలతలు
» అనుబంధ పోషకాహార కార్యక్రమంలోకి శ్రీ అన్న (చిరుధాన్యాలు) యొక్క కలయిక

“ బాల్యంలో పిల్లలకు మేలైన పోషక ఆహారం, వారి మానసిక అభివృద్ధి వికాసానికి దోహదపడుతుంది. తల్లులు బలవర్ధకమైన పోషకాహారం తీసుకోవడం పిల్లల సక్రమ మెరుగైన పోషణకు అత్యంత ఆవశ్యకం ”

-శ్రీ నరేంద్ర మోదీ
గౌ॥ భారత ప్రధాని



7వ పోషణ మాసోత్సవ సందర్భంలో అంగన్‌వాడీ కేంద్రాలలో, కార్యకలాపాలు

**చనుబాలు ఇవ్వడం మరియు సంపూర్తిగా తినిపించడం**
చనుబాలు ప్రోత్సహించడానికి వర్క్‌షాప్‌లు మరియు సంపూర్తిగా తినిపించేటందుకు సరియైన సమాచారం

**పౌష్టికాహార - సంబంధిత పోటీలు**
ఆహార ప్రణాళిక పై మరియు ఆరోగ్యకరమైన వంట తయారీ పై పోటీలు

**రక్త హీనత**
రక్తహీనతను అర్థం చేసుకోవడం మరియు కలిసి పోరాడడం

**సామాజిక-ఆధారిత కార్యక్రమాలు**
సామాజిక ఆకాశవాణి కార్యకలాపాలు, సైకిల్ ర్యాలీలు, ఉదయపు ఊరేగింపులు, హాట్-బజార్ (మార్కెట్) కార్యకలాపాలు మరియు వీధి నాటకాలు, జానపద ప్రదర్శనలు

**అమ్మపేరిట ఒక చెట్టు**
మీ తల్లిని గౌరవించడానికి ఒక చెట్టు నాటడం మరియు పర్యావరణాన్ని పరిరక్షించడం

**ఎదుగుదల పర్యవేక్షణ**
ఎదుగుదల పరిశీలన అర్థం చేసుకోవడం మరియు అంగన్‌వాడీ కేంద్రాలలో మీ పిల్లల నిక్కచ్చి బరువు మరియు ఎత్తు కొలతలు పొందడం

**'పోషణ కూడా, చదువు కూడా**
పౌష్టికాహారం చదువుకు ఎలా సహాయపడుతుందో తెలిపే వర్క్‌షాప్‌లు. ప్రభుత్వం యొక్క పోషణ్‌భీ, పఢాయి భీ పథకం గురించి తెలుసుకోవడం

**పౌష్టికాహార వర్క్‌షాప్‌లు**
మరియు సెమినార్‌లు ప్రధాన ఆరోగ్య సంబంధితాల గురించి నిపుణుల సాధ్యంలో పోషకాహార సమావేశాలు

CBC 46101/13/0004/2425

# భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

## ముగిసిన అభిప్రాయ సేకరణ

## కొత్త రెవెన్యూ చట్టం రూపకల్పనకు కసరత్తు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్త రెవెన్యూ చట్టం ముసాయిదాపై ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ పూర్తయిన నేపథ్యంలో చట్ట రూపకల్పనపై దృష్టిసారించాలని, కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురావడానికి అవసరమైన కసరత్తును త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వచ్చిన అభిప్రాయాలు, సూచనలు, సలహాలు అన్నింటిని ఒక దగ్గర పొందుపరిచి పరిశీలించాలన్నారు. వచ్చిన వాటిలో రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా రైతాంగానికి ఏది అవసరమో ఆ అంశాలను ఈ కొత్త చట్టంలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మారుతున్న కాలానికి, పరిస్థితులకు తగినట్లుగా భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షలకు అనుగుణంగా కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకుని రాబోతున్నామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత భూ సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తే, గత పాలకుల తొందరపాటు నిర్ణయాలతో అది నెరవేరకపోగా కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యాయని విమర్శించారు. 2020రెవెన్యూ చట్టం లోపభూయిష్టంగా ఉండటంతో పాటు రైతులు, భూ యజమానులు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. ధరణిపోర్టల్ కారణంగా భూ సమస్యలు మరింత పెరిగాయన్నారు. దీంతో రైతులు, భూ యజమానుల అనేక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వచ్చిందన్నారు. తప్పుల తడకల వల్ల రాష్ట్రంలో 30లక్షల మంది రైతులు ధరణి బాధితులుగా మారారన్నారు. అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా ఉండేలా మేధావులు, నిపుణులు, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, రైతులు, సామాన్య ప్రజల నుంచి కూడా అభిప్రాయాలను స్వీకరించడం జరిగిందన్నారు. ముసాయిదాపై శాసనసభలో చర్చించి అదే రోజు భూ పరిపాలన ప్రధాన కార్యాలయంలో పబ్లిక్ డొమైన్‌లో ఉంచడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో జరిగిన వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన వర్క్‌షాప్‌లలో వచ్చిన సూచనలను ఒక నివేదిక రూపంలో కలెక్టర్లు వెంటనే భూపరిపాలన కార్యాలయాలనికి పంపించాలని ఆదేశించామన్నారు.

రాష్ట్రంలో విస్తృత స్థాయిలో జరిపిన ప్రజాభిప్రాయ సేకరణలో పెద్ద ఎత్తున సూచనలు వచ్చాయన్నారు. లిఖిత పూర్వకంగా, మెయిల్ ద్వారా సూచనలు వచ్చాయన్నారు. సామాన్యులు సైతం పలు సూచనలు చేసినట్లు మంత్రి తెలి పారు. అమలు చేసేవారికి అవగాహన ఉండేలా రైతులకు, సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవినీతి రహితంగా చట్టాన్ని తీసుకునిరాబో తున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో అత్యంత రహస్యంగా ఉన్న ధరణిని మా ప్రభుత్వం ఒక పబ్లిక్ డాక్యుమెంట్‌గా అందరికి అందుబాటులో ఉంచబోతుందని మంత్రి ప్రకటించారు.

# పారాలింపిక్స్‌లో ఐదో పతకం

## 10మీ. ఎయిర్‌పిస్టల్‌లో రుబీనా ఫ్రాన్సిస్‌కు కాంస్యం




**ప్యారిస్, ఆగస్టు 31:** పారాలింపిక్స్‌లో భారత షూటర్లు పతకాలతోమోత మోగిస్తున్నారు. ఇప్పటికే ఈ విభాగంలో స్వర్ణం, రజతం, కాంస్యం రాగా శనివారం రుబీనా ఫ్రాన్సిస్ కాంస్య పతకం సాధించింది. మహిళల పది మీటర్ల ఎయిర్ పిస్టల్ ఎస్‌హెచ్ వన్‌లో రుబీనా చెక్కు చెదరని గురితో కంచు మోత మోగించింది. ఉత్కంఠరేపిన ఫైనల్‌లో రుబీనా 211.1. పాయింట్లు సాధించింది.ఇరాన్‌కు చెందిన సరేహ్ జవన్‌మర్ది పసిడి గెలిచింది. పారిస్ వేదికగా జరుగుతున్న పారాలింపిక్స్‌లో భారత షూటర్ల జైత్రయాత్రను రుబీనా కొనసాగించింది. శనివారం పదిమీటర్ల ఎయిర్‌పిస్టల్ ఎస్‌హెచ్‌వన్ క్వాలిఫయింగ్ రౌండ్‌లోనే ఆమె దూకుడు చూపించింది. రుబీనా 556 పాయింట్లతో ఆరోస్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించి పతకంపై ఆశలురేపింది. ఇక ఫైనల్‌లోనూ ఆత్మవిశ్వాసంతో గురిపెట్టిన రుబీనా కాంస్యంతో దేశం యావత్తూ సంబరాలుజరుపుకునేలా చేసింది. ఈపోటీల్లో ఇరాన్‌కు చెందిన జవాన్మార్దిసారి 236.8 స్కోరుతో స్వర్ణం సాధించింది. తుర్కియోకు చెందిన 46 ఏళ్ల ఐ సెల్ ఓజ్గాన్ 231.1 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి రజతం దక్కించుకుంది. తాజాగా రుబీనా పతకం గెలవడంతో భారత్ పతకాలసంఖ్య ఐదుకు పెరిగింది.



అప్పాచెరువులో షెడ్లను కూల్చి వేసిన దృశ్యం





అమీన్‌పూర్‌లో అక్రమ నిర్మాణాలను పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

# కొనసాగుతున్న హైడ్రా దూకుడు

## అప్పాచెరువులో షెడ్ల కూల్చివేత అడ్డుకున్న వ్యాపారులు

**అత్తాపూర్ ఆగస్టు31,ప్రభాతవార్త :** నగరవ్యాప్తంగా హైడ్రా అధికారులు అక్రమ దారుల గుండెల్లో దడ పుట్టిస్తోంది. అక్రమ నిర్మాణాలను కూల్చివేయడమే లక్ష్యంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ ముందుకు సాగుతున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గగన్‌పహాడ్ అప్పాచెరువు సూమారు 35 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా చెరువులో అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నట్లుగా హైడ్రాకు పలు ఫిర్యాదులు రావడంతో దీనిపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన హైడ్రా అధికారులు అప్పా చెరువు ఎఫ్‌టిఎల్ లో రూ. 75కోట్లు విలువ చేసే మూడు ఎకరాలు స్థలం అక్రమణకు గురై 13 షెడ్లను నిర్మించినట్లుగా నివేదిక ఇవ్వడంతో హైడ్రా కమిషనర్ ఆదేశాల మేరకు కొందరూ అక్రమ దారులు తమ వ్యాపారాల కోసం ఏర్పాటు చేసుకున్న షెడ్లును శనివారం స్థానిక పోలీసులు బందో బస్తు మధ్య కూల్చీవేతలు చేపట్టింది. పలువురు కూల్చీవేత్తలను అడ్డుకొనే ప్రయత్నం చేయడంతో ఉద్రుక్త వాతావరణం నెలకొంది. వారిని స్టేషన్‌కు తరలించి కూల్చీవేత్తలు కొనసాగించారు. అయితే భారీ షెడ్లు ఉండడంతో కూల్చివేత్తలు రెండు రోజులు పాటే అవకాశం ఉంది.

**షెడ్ల వ్యాపారులు ఆందోళన :** ఏళ్ల తరబడి ఇక్కడే నివసిస్తూ తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నామని అలాంటిది మీరు ఇప్పుడు వచ్చి మా పొట్టకొట్టడం సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. మేము దీనిపై ఆధారపడి బతుకుతున్నామని వ్యాపారం కోసం బ్యాంకుల్లో లక్షల్లో లోన్ తీసుకోవడం జరిగిందని ఇప్పుడు షెడ్లను కూల్చివేయడంతో ఎలా కట్టాలని మీము ఎలా బ్రతకాలని కన్నీరుమున్నీరుగా విలపించారు.

**నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారు?: కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి**

అప్పా చెరువు ఎఫ్‌టిఎల్‌లో నిర్మించిన అక్రమ షెడ్లలో స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ సంబంధించినవి ఉండడంతో ఆయన అధికారులు తీరుపై మండిపడ్డారు. కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ....కనీసం నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేశారంటూ అధికారులను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందంటూ ఆయన వాపోయాయారు.

### అమీన్‌పూర్‌లో హైడ్రా కమిషనర్ సుడిగాలి పర్యటన

**అమీన్‌పూర్, ఆగస్టు31 ప్రభాతవార్త:** నగరంలో హైడ్రా తన శైలిలో దూసుకుపోతుంది. చెరువులు, కుంటలు, వాగుల పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తుంది. ఫిర్యాదులు అందిన చోట హైడ్రా కమీషనర్ ఏవీ. రంగనాథ్ అధికారులతో కలిసి పర్యటించి అక్రమ కట్టడాలపై ఆరా తీస్తున్నారు. పటాన్‌చెరు, అమీన్‌పూర్‌లలో అధికారులతో కలిసి హైడ్రా కమీషనర్ ఏవీ. రంగనాథ్ సుడిగాలి పర్యటన చేయడం ఆసక్తికరంగా మారింది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలోని సాకి చెరువు, అమీన్‌పూర్‌లోని శంభునికుంట చెరువు, బంధం కొమ్ము చెరువు, జీవ వైవిధ్యంగా పేరుగాంచిన అమీన్‌పూర్ పెద్ద చెరువు కబ్జాకు గురైన పరిసర ప్రాంతాలను హైడ్రా కమీషనర్ రంగనాథ్, అధికారుల బృందం పరిశీలించారు. అక్రమ కట్టడాలను గుర్తించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వెంకట రమణ కాలనీ, చక్రపూరి కాలనీల్లో కొందరు ప్రైవేట్ భూమికి సంబంధించిన వివాదంపై ఫిర్యాదు అందుకున్న హైడ్రా అధికారులు అక్కడి బాధితులతో మాట్లాడారు. పటాన్‌చెరు సాకి చెరువు సమీపంలో ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలపై హైడ్రా కమీషనర్ స్పందించారు. సామాన్య ప్రజల నిర్మాణాలకు సంబంధించి డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ అధికారులను హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఆదేశించారు.



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ప్రభార్‌జైని, విజయలక్ష్మి, సుబ్బారావు తదితర అతిథులు

# సామాజికపరమైన రచనల్లో దిట్ట పద్మా దాశరథి

**రవీంద్రభారతి, ఆగస్టు 31 ప్రభాతవార్త :** ప్రముఖ రచయిత్రి కుటుంబ సామాజికపరమైన రచనలు చేయడంలో దిట్ట, తనకుతానే సాటని ప్రముఖ రచయిత ప్రభాకర్‌జైని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, మనసున మనసై ఫేస్బుక్ సమూహపు సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో శనివారం పొత్తూరి విజయలక్ష్మి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభాకర్‌జైని విశిష్ట అతిథులు డా. మామిడి హరికృష్ణ, జొన్నల గడ్డ కనకదుర్గ, కాకునూరి దాశరథి, నండూరి సుందరీ నాగమణి, మామిడన్న సుబ్బారావు, గీత తదితరులతో కలిసి ప్రముఖ రచయిత్రి పద్మాదాశరథి పుస్తకాలు పద్మా దాశరథి రచనలు (మనసు ముచ్చట్లు), సాహచర్య బంధం (జంట నవలలు)లను ఆవిష్కరించి ఆమె కలం నుండి మరిన్ని మంచి రచనలు రావలసి ఉండగా ఆకస్మిక నిష్క్రమణ అభిమానులను, ఆత్మీ యులను ఆవేదనకు గురిచేసిందని వాపోయారు. ఈ పుస్తకాల్లో పద్మాదాశరథి రచనలలో రచయిత్రి బాల్య యవ్వన మధ్యవయసులోని అనుభవాలను, సాహచర్య బంధంలో వృద్ధాప్యంలోని స్త్రీ పురుషుల మధ్య ఉండాల్సిన స్నేహ బంధాన్ని, నేటి యువదంపతుల ఉద్యోగ, సంసార బాధ్యతల మధ్య జరిగే సంఘర్షణలను చక్కగా వివరించారని వక్తలన్నారు. నండూరి సుందరీ నాగమణి, జొన్నలగడ్డ కనకదుర్గలను పుస్తక పరిచయాలు కావించగా గీత వందన సమర్పణతో సభ విజయవంతంగా ముగిసింది.



# చిరంజీవి ట్రస్ట్‌కు ఎల్ఐసి రూ.52 లక్షల విరాళం

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త :** చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్‌కు ఎల్ఐసీ వైద్య పరికరాలను అందించింది. ఈ మేరకు శనివారం చిరంజీవి కంటి, రక్త కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ ఎల్ఐసీ జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ వైద్య పరికరాలను ట్రస్ట్ చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ మాధవిరాజుకు అందించారు. ఈ సందర్భంగా మాధవిరాజు మాట్లాడుతూ ఎల్ఐసీ తమకు చాలా ఉపయోకరమైన వైద్య పరికరాలను అందించడం మంచి పరిణా మమన్నారు. మరింత పని చేయడానికి ఇది ప్రేరణ అని తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం బాధ్యతాయుతంగా తమ ట్రస్టు కొనసాగుతోందని వివరించారు.

# విద్యావ్యవస్థపై పట్టింపులేని సిఎం

## 8 నెలల్లో విద్యను అస్తవ్యస్తం చేసిన కాంగ్రెస్: కెటిఆర్ తీవ్ర వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు31:** రాష్ట్రానికి విద్యామంత్రి లేరు, ముఖ్యమంత్రికి విద్యావ్యవస్థపై పట్టింపు లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యానించారు. అసలు విద్యా వ్యవస్థలో ఏం జరుగుతుందో రేవంత్‌రెడ్డికి తెలుసా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాల విద్యను తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులను చదువుకు దూరం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు లేరన్న కారణంతో ఈ ఏడాది దాదాపు 1864 స్కూళ్లను మూసివేసే ప్రయత్నం చేస్తున్నారన్న వార్తలు వస్తున్నాయని, ఇదే నిజమైతే ఇంతకన్నా ఆందోళన చెందాల్సిన అంశం మరొకటి లేదని కెటిఆర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులను నాణ్యమైన విద్య అందించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకుండా స్కూళ్లను మూసి వేయాలని భావించడం సిగ్గుచేటని ఘాటుగా వ్యాఖ్యానించారు. 2024లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య అంతకు ముందు ఏడాదితో పోల్చుకుంటే దాదాపు 2.4 లక్షలు తగ్గిందని, ఇది రాష్ట్ర విద్యారంగానికి ప్రమాద సంకేతమని ఆందోళన వ్యక్తం చేశారు. 8 నెలల కాలంలోనే ప్రభుత్వ విద్యను కాంగ్రెస్ సర్కార్ అస్తవ్యవస్థం చేసిందని మండిపడ్డారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల సంఖ్య లేకపోవడంతోనే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గుతున్నాయని ఖాళీగా ఉన్న దాదాపు 25వేల టీచర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# నేటి నుండి పశుగణన

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 21వ జాతీయ పశుగణకు పశు సంవర్థక శాఖ ఏర్పాట్లు చేసింది. ఈ పశుగణన సెప్టెంబరు 1వ తేదీ నుండి ప్రారంభం కానుంది. డిసెంబరు వరకూ ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఈ పశుగణన నిర్వహణకు జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించారు. వీరి ఆధ్వర్యంలో పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లు తదితర వాటి వివరాలను సేకరించి డిజిటలైజేషన్ చేయనున్నారు. ఇందు కోసం పశు వైద్య సిబ్బందికి మొబైల్ అప్లికేషన్, డ్యాష్‌బోర్డు సాఫ్ట్‌వేర్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ ప్రక్రియ పూర్తి అయిన తదుపరి పశుగణన ఆధారంగా వాటి సంతతి వృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టనున్నాయి. ప్రతీ ఐదేళ్లకు ఒక సారి దేశ వ్యాప్తంగా పశువుల గణన జరుగుతోంది. చివరి సారిగా 2019లో జరిగింది. దీని ప్రకారం రాష్ట్రంలో మొత్తం 326.26 లక్షల జీవాలు నమోదయ్యాయి. విడిగా పౌల్ట్రీలో 799.99 లక్షల కోళ్లు ఉన్నట్లు తెల్పారు.

# విద్యుత్ జెన్కో ఎఇ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ (టిజి జెన్కో) పరిధిలో అసిస్టెంట్ ఇంజనీర్ల (ఏఈ) పోస్టుల భర్తీకి గాను నిర్వహించిన పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. ఈ మేరకు ఈ ఫలితాలకు సంబంధించి జెన్కో సిఎండి రిజ్వీ ఒక ప్రకటనలో వీటి వివరాలను వెల్లడించారు. జెన్కోలో ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్స్ విభాగాల్లో 339 పోస్టుల భర్తీకి గత ఏడాది అక్టోబరు 4వ తేదీన నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. కాగా దీనికి సంబంధించి ఈ ఏడాది జూలై 14వ తేదీన కంప్యూటర్ పరీక్ష నిర్వహించింది. వీటి ఫలితాలను సంబంధిత అభ్యర్థులు టిజిజెన్కో వెబ్ సైట్‌లో సరి చూసుకోవాలని తెలిపారు.

# జస్టిస్ హేమ తరహా కమిటీని వేయండి: నటి సమంత విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులపై జస్టిస్ హేమ కమిటీ తరహాలో సబ్ కమిటీని నియమించాలని తెలంగాణ ప్రభుత్వానికి ప్రముఖ నటి సమంత విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం సోషల్ మీడియా వేదికగా తెలుగు చలన చిత్ర పరిశ్రమలో మహిళలకు సురక్షితమైన పని వాతావరణాన్ని నెలకొల్పడానికి వీలుగా ఈ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. తెలుగు చిత్ర పరిశ్రమలోని మహిళలమైన తాము జస్టిస్ హేమ కమిటీ నివేదికను స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. దీనికి బాటలు వేసిన కేరళ ఉమెన్ ఇన్ సినిమా కలెక్టివ్ (డబ్ల్యూసీసీ) నిరంతర ప్రయత్నాలను అభినందిస్తున్నట్లు తెలిపారు.

# దేశవ్యాప్తంగా వారం రోజులు ఒకమోస్తరు నుంచి భారీ వర్షాలు

## తుఫాను తరహాలో వస్తున్న 'ఆస్నా' ప్రభావమే..

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** భారీ వర్షాలు వరదలతో దేశం అతలాకుతలం అవడానికి ప్రధాన కారణం తుపాను తరహాలో వస్తున్న ఆస్నా ఈశాన్య అరేబియా సముద్రంలో నెలకొనడం, పాకిస్థాన్‌కోస్తా తీరం వెంబడి కదిలి పశ్చిమదిశగా సాగుతుండటంతో ఆ ప్రభావం భారత్‌పైనా పడుతోంది. దేశంలో దీర్ఘకాలిక సగటు 167.9 మిల్లీమీటర్లలో 109శాతం వర్షపాతం నమోదవుతుందని వాతావరణశాఖ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర అన్నారు. గడచిన ఆరు గంటల్లో గంటకు 15 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. ఈశాన్యం, పరిసరాల్లోని వాయవ్య అరేబియా సముద్రంలో కూడా ఈ ప్రభావం కనిపిస్తోంది. గుజరాత్‌లోని నాలియా, పాకిస్థాన్‌లోని కరాచి, ఆగ్నేయంలో ఉన్న పాస్నీ ఓమన్‌లోని మసట్ దేశాల్లోని తీరప్రాంతాల్లో భారీ ప్రభావం చూపిస్తోంది. పశ్చిమదిశగా సాగుతూ వాయవ్యం వైపుకు మళ్లి ఆపై ఈశాన్య, వాయవ్య అరేబియా సముద్రంలోనే కేంద్రీకృతం అవుతుందని వాతావరణశాఖ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. సెప్టెంబరు రెండవ తేదీవరకూ కూడా ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని అలాగే ఆస్నా ప్రభావం కూడా ఉంటుందని వెల్లడించ్చా. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరప్రాంతాల్లోని బంగాళా ఖాతంలో అల్పపీడనం నెలకొనడంతో వర్షాలు కురుస్తున్నాయి. ఆస్నా ప్రభావంతో వచ్చే ఏడురోజులపాటు తేలికపాటి నుంచి ఒకమోస్తరు నుంచి భారీ వర్షాలుగా మారే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. కోస్తా కర్ణాటక, కోస్తా ఆంధ్రప్రదేశ్, యానామ్, లక్షద్వీప్, కేరళ, మాహే ద్వీపకల్ప ప్రాంతాల్లో భారీ వర్షాలుంటాయి. అలాగే తెలంగాణ, కర్ణాటక లోతట్టుప్రాంతాలు, రాయలసీమ, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకాల్‌ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలుంటాయని వాతావరణశాఖప్రకటించింది. ఆదివారం తెలంగాణ, కోస్తా ఆంధ్ర, యానామ్ ప్రాంతాల్లో భారీ వర్షాలుంటాయి. అలాగే రానున్న రెండుమూడురోజులపాటు కోస్తా కర్ణాటక, రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలుంటాయి. వచ్చే ఏడురోజుల్లో కేరళ, మాహేప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మృత్యుంజయ్ కోరారు. పశ్చిమ, మధ్యభారత్‌లో వారం మొత్తం ఒకమోస్తరునుంచి భారీ వర్షాలుంటాయి వెల్లడించారు. పశ్చిమమధ్యప్రదేశ్; మరాట్వాడా ప్రాంతాల్లో ఒకటి, రెండు తేదీల్లోను, విదర్భలో మరో రెండురోజులపాటు, ఛత్తీస్‌ఘర్, గుజరాత్ రీజియన్‌లో నాలుగో తేదీవరకూ వర్షాలుంటాయి. ఇక అండమాన్ నికోబార్ దీవులు, ఒడిశాల్లో కూడా వర్షాలుంటాయి. ఈశాన్యభారత్‌తోపాటు పశ్చిమబెంగాల్, సిక్కిం, బీహార్, జార్ఖండ్‌లలో కూడా ఈ వారంలో భారీవర్షాలుంటాయని అంచనావేసారు. బెంగాల్‌సిక్కిం, ఒడిశా, అండమాన్ నికోబార్ దీవుల్లో ఐదో తేదీవరకూ చెదురుమదురు వర్షాలతోపాటు భారీ అతిభారీ వర్షాలుంటాయి. వాయవ్య బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గంటకు 45నుంచి 55 కిలోమీటర్ల వేగంతో గాలులు 65 కిలోమీటర్లవరకూ పెరుగుతుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశాప్రాంతాలకు ఈప్రభావం ఉంటుంది. జమ్ము కాశ్మీర్, లడక్, గిల్గిట్ బాల్టిస్టాన్; ముజఫరాబాద్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, తూర్పురాజస్థాన్ ప్రాంతాలతోపాటు ఉత్తరప్రదేశ్, హర్యానా, చండీఘర్, ఢిల్లీ, పంజాబ్ పశ్చిమరాజస్థాన్‌లలో ఈవారం మొత్తం వర్షాలుంటాయని అంచనా వేసారు. రానున్న ఏడురోజుల్లో తూర్పురాజస్థాన్ ప్రాంతంలో భారీ వర్షాలుంటాయి. హిమాచల్‌ప్రదేశ్,హర్యానా, చండీఘర్‌లతోపాటు పాకిస్థాన్‌లోని సరిహద్దుల్లో కూడా ఈప్రభావం ఉంటుంది.

# ఎపిలో భారీ వర్షం

## విజయవాడ, గుంటూరు, విశాఖలో కుండపోత, రవాణాకు తీవ్ర అంతరాయం..

**విజయవాడ,ఆగస్టు31, ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి, భారీ వర్షాల ప్రభావం కృష్ణా, గుంటూరు, విశాఖ ఎన్టీఆర్, ఉమ్మడిగోదావరి జిల్లాలు, ప్రకాశం జిల్లాపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. విజయవాడ, గుంటూరు, విశాఖ నగరాలు తడిసి ముద్దయ్యాయి. ఈ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. పంటలకు తీరని నష్టం వాటిల్లింది. విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. రోడ్లపైకి వరద నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎపిలో పలు రైళ్లను రద్దు చేసారు. ఆర్టీసీ బస్సు సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేసారు. వరద కారణంగా కొండ చరియలు విరిగిపడి నలుగురు మృతి చెందారు. వారి కుటుంబాలు వొక్కింటి సీఎం చంద్రబాబు రూ. 5లక్షలు నష్ట పరిహారం ప్రకటించారు. ఎన్టీఆర్ జిల్లా నల్లవాగులో ముగ్గురు గల్లంతయ్యారు. అయితే వారు సురక్షితంగా ఉన్నట్లు సమాచారం. గుంటూరు జిల్లాలో మరో విషాదం చోటు చేసుకుంది. జిల్లాలోని పెదకాకాని మండలం ఉప్పలపాడు, గోళ్ళమూడి మధ్య వరద ఉధృతికి కాల్వలో కారుకొట్టుకుని పోయింది. అందులో ప్రయాణిస్తున్న ఉపాధ్యాయురాలు రఘువేంద్ర, పిల్లలు సాత్విక్, మాణ్విక్ మరణించినట్లు సమాచారం. నంద్యాల జిల్లా ఆత్మకూరులో భారీ వర్షానికి ఇళ్ళు దెబ్బతిన్నాయి. వర్షం దాటికి కర్నూలు నుంచి గుంటూరు వెళ్ళే ప్రధాన జాతీయ రహదారిపై నేలకొరిగిన భారీ వృక్షం కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎన్టీఆర్‌జిల్లా గంపలగూడెం మండలం వినగడప గ్రామంలోని రాళ్ళచెరువుకు గండిపడింది. ఆయకట్టు కిందపంట పొలాలను వరద నీరు ముంచెత్తడంతో రైతులు, గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. చందర్లపాడు మండలం నందిగామ నడుమ రాకపోకలు నిలిచిపోయాయి.

# అంగన్వాడీ పౌష్టికాహారంలో నాణ్యతా లోపం: పట్టించుకోని అధికారులు

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టి కాహారంలో నాణ్యత కొరవడుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే బాలింతలు, గర్భిణులతో పాటు, చిన్నారుల ఆరోగ్యానికి భరసా ఇచ్చేందుకు ఏర్పడిన అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేసే సరుకుల పంపిణీ పలువురు గుత్తేదారుల ఇష్టాయిష్టాలకు అనుగుణంగా జరుగుతున్నాయి. ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారం తింటే తినండి లేకుంటే పోండి అన్నట్లుగా సాగుతోంది. చేసేదేమీ లేక అంగన్వాడీ టీచర్లు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితులు నెలకొంటున్నాయి. దీంతో పౌష్టికాహారం పేరుతో గుత్తేదార్లు సరఫరా చేసే సరుకులతోనే వారికి అందించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. ఫలితంగా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే వారి పరిస్థితి అగమ్యగోచరంగా తయారవుతోందని అంటు న్నారు. ఇక ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, వరం గల్ తదితర జిల్లాల్లో అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే సరుకుల్లో పప్పుదినుసులు, గుడ్డు తదితర వాటిల్లో నాణ్యత కొరవడుతోందనే విర్శలు చోటు చేసుకుంటున్నాయి. హైదరాబాద్‌తో సహా గుత్తేదారులు సరఫరా చేసే సరుకుల నాణ్యతను జిల్లా స్థాయిల్లో పరిశీలించే వ్యవస్థే లేకుండా పోయిందని చెబుతున్నారు. కొన్ని చోట్ల అందరూ ఏకం కావడంతో నాణ్యతలేని ఆహారమే దిక్కవుతోందని పలువురు బహిరంగంగానే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బిల్లుల చెల్లించండి, జీరో బిల్లులు వస్తేనే 200 యూనిట్లు ఫ్రీ : విద్యుత్ శాఖ ఆదేశాలు

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** కరెంటు బిల్లులు చెల్లించాలంటూ విద్యుత్ పంపిణీ సంస్థలు 200 యూనిట్లలోపు వినియోగదారులకు నోటీసులు జారీ చేయడం ప్రారంభించాయి. గృహ జ్యోగి పథకం కింద 200 యూనిట్ల లోపు అర్హత ఉన్న వినియోగదారులు ఎవరూ బిల్లులు చెల్లించనవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అంతేకాకుండా ఈ పథకం వర్తించని ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారు తప్పులను సరిచేసుకునే అకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో మళ్లీ పలువురు దరఖాస్తు చేసుకున్నారు. గృహ లక్ష్మికి అర్హులైన వారు బిల్లులు చెల్లించనవసరం లేదని ప్రకటించడంతో మరోసారి దరఖాస్తు చేసుకుని తమకు జీరో బిల్లులు వాస్తాయని ఎదురు చూస్తూ నెలల తరబడి పలువురు కట్ట కుండా ఉండిపోయారు. అయితే ఇప్పుడు దాదాపు ఆరు నెలలుగా జీరో బిల్లులు పంపిణీ కాని వారికి సంబంధించిన బకాయిలను వసూలు చేయాలని ప్రభుత్వం నుండి విద్యుత్ శాఖకు ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. జీరో బిల్లులు ఎప్పటి నుండి ఇస్తారో అప్పటి నుండే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం వర్తిస్తుందని తెలిపింది. దీంతో విద్యుత్ శాఖ అధికారులు బిల్లుల వసూలుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే, జూన్, జూలై, అగస్టు నెలలకు సంబంధించి జీరో బిల్లులు రాని వారి నుండి వసూలు చేసే పనిలో పడ్డారు. ఒక్క జగిత్యాల జిల్లాలోనే బిల్లులు చెల్లంచని లబ్దిదారుల సంఖ్య 50 వేలకు పైగా ఉంటుందని అంచనా. ఈ లెక్కన వీరి నుండి దాదాపు 8 కోట్ల రూపాయల వరకూ బకాయిలు వసూలు చేసేందుకు నోటీసులు ఇస్తున్నారు. ఇక నల్లగొండ జిల్లాల్లో దాదాపు 1.40 లక్షల మంది ఆరు నెలలుగా ఒక్కొక్కరూ 3 వేల నుండి 5 వేల రూపాయల వరకూ బిల్లులు చెల్లించాల్సి ఉంది, ఇప్పుడు వీరందరూ బకాయిలు చెల్లించాలని విద్యుత్ శాఖ అధికారులు ఒత్తిడి తెస్తున్నట్లు తెలియవచ్చింది. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొనడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.

